# తొలి అక్షరం

చైర్మన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 17 పేజీలు - 6 బుధవారం 11 డిసెంబర్ 2024


## మూడురోజులపాటు సంతాప దినాలు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్10:** కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మాజీ మంత్రి ఎస్ఎం కృష్ణ కన్నుమూశారు. గతకొంత కాలంగా వృద్ధాప్యం రీత్యా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. మంగళవారం తెల్లవారుజామున బెంగళూరు సదాశివనగర్‌లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఈ నేపథ్యంలో ఆయన మృతి పట్ల కర్ణాటక ప్రభుత్వం రాష్ట్రంలో మూడు రోజుల పాటు సంతాప దినాలుగా ప్రకటించింది. డిసెంబర్ 10 నుంచి డిసెంబర్ 12 వరకూ ఎలాంటి కార్యక్రమాలు, వేడుకలు నిర్వహించడం లేదని తెలిపింది. ఆయన అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించనున్నట్లు వెల్లడించింది. దీంతో ప్రస్తుతం బెళగావిలో నిర్వహిస్తున్న శీతాకాల అసెంబ్లీ సమావేశాలను గురువారానికి వాయిదా వేశారు. మరోవైపు ఎస్ఎం కృష్ణ భౌతికకాయానికి పలువురు ప్రముఖులు నివాళులర్పిస్తున్నారు. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ నివాళులర్పించారు. ఆయన భావోద్వేగానికి గురయ్యారు.

## మరోసారి హస్తినకు సీఎం రేవంత్

- పలువురు కేంద్ర మంత్రులను కలిసే అవకాశం
- రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి చర్చించే అవకాశం
- గ్రాంట్ల విడుదల చేయాలనీ కేంద్ర మంత్రులను కోరే అవకాశం



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 10:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ పర్యటనకు వెళున్నారు. ఈసారి ఒంటరిగా కాకుండా.. కుటుంబ సమేతంగా హస్తినకు వెళ్తున్నారు రేవంత్ రెడ్డి. మొదట ఢిల్లీకి వెళ్లి.. అటు నుంచి రాజస్థాన్‌లోని జైపూర్‌కు వెళ్లనున్నారు. 11, 12, 13 తేదీల్లో సీఎం రేవంత్ రెడ్డి.. అక్కడే ఉండనున్నట్టు అధికారిక వర్గాలు

వివరాలు 2లో

## 17న తెలంగాణలో రాష్ట్రపతి పర్యటన



**తొలి అక్షరం/హైదరాబాద్,10:** ఈ నెల 17 నుంచి తెలంగాణలో రాష్ట్రపతి పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో సమావేశ మయ్యారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా ఈ నెల 17 నుంచి 21 వరకు రాష్ట్రపతి హైదరాబాద్‌లో ఉంటారని సీఎస్ తెలిపారు. రాష్ట్రపతి పర్యటనను సంతృప్తికరంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. తగిన రీతిలో విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులను శాంతికుమారి ఆదేశించారు. పాములు పట్టేవారిని నియమించి పాము పట్టే పనిని ముందుగానే పూర్తి చేయాలని అటవీశాఖ అధికారులకు సూచించారు. రాష్ట్రపతి నిలయంలో 24 గంటలూ పాములు పట్టే బృందాన్ని ఏర్పాటు చేయాలని సీఎస్ ఆదేశించారు. అలాగే, GHMC సమన్వయంతో

వివరాలు 2లో

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

- ఎన్ని ఇబ్బందులొచ్చినా ప్రజావాణి కొనసాగిస్తాం
- కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం 70 ఏళ్లు వెనక్కి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 10:** ప్రజావాణి కార్యక్రమాన్ని భవిష్యత్తులో మరింత మెరుగుపరుస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేసిన ఏడాది పూర్తయిన సందర్భంగా లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. వారి నుంచి పలు సూచనలు స్వీకరించారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం 70

వివరాలు 2లో



## గ్రూప్ 2 పరీక్షలు యథాతథం

- వాయిదాకు హైకోర్టు నిరాకరణ

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 10:** తెలంగాణ గ్రూప్ 2 పరీక్షలు మరో నాలుగు రోజుల్లో జరగనున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే హాల్ టికెట్లు కూడా టీజీపీఎస్సీ విడుదల చేసింది. అయితే గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేయాలని కోరుతూ కొందరు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. వీటిని సోమవారం విచారించిన హైకోర్టు వాయిదాను తిరస్కరించింది. డిసెంబరు 15, 16 తేదీల్లో జరగనున్న పరీక్షలకు ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని, ఈ పరిస్థితుల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. కాగా డిసెంబరు 16న రైల్వే

వివరాలు 2లో

## కేటీఆర్ ఇప్పుడు ఒక ఎమ్మెల్యే మాత్రమే

- కేటీఆర్, కవితకు కుక్క కూడా ఓటు వేయదు
- బీజేపీ ఎంపీ అర్వింద్ తీవ్రవ్యాఖ్యలు



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 10:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీజేపీ నేత, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ... కేటీఆర్, కవితలకు వచ్చే ఎన్నికల్లో కుక్క కూడా ఓటు వేయదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ ఇప్పుడు ఒక ఎమ్మెల్యే మాత్రమేనని గుర్తుంచుకోవాలని సూచించారు. తాను ఎప్పుడూ ఫైర్ బ్రాండ్‌నే అని మీడియా ప్రతినిధులు అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. నా బండి నా చేతిలోనే ఉందని... సమయాన్ని బట్టి తాను గేర్ మారుస్తానని, అప్పుడే స్పీడ్ మారుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో తెలంగాణ తల్లి విగ్రహం పేరుతో పిచ్చి రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు.

## ఇది ప్రజాపాలన కాదు.. ప్రజాపీడిత పాలన

- కాంగ్రెస్ ఒక్క హామీని సక్కగా నిలబెట్టుకోలేదు : కేటీఆర్




**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 10:** కాంగ్రెస్ ఎలాగైనా అధికారంలోకి రావాలని ఇష్టంవచ్చినట్లు హామీలు ఇచ్చి ఇప్పుడు అమలు చేయటానికి నానా కారణాలు చెబుతుందని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ఇది ప్రజా పాలన కాదు.. ప్రజా పీడిత పాలన అని మాజీ మంత్రి కేటీఆర్ మండి పడ్డారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజల వేదన అరణ్య రోదనగానే మిగిలిందని విమర్శించారు. రైతులను చెరబట్టారని, పేదల ఇండ్లు కూలగొట్టారని ధ్వజమెత్తారు. రైతుబంధు ఎత్తేశారని, రైతు బీమాకు పాతరేశారని, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ మాయం చేశారని, అమ్మవడిని ఆగం చేశారని దుయ్యబట్టారు. నిరుద్యోగుల ఉసురు పోసుకున్నారని, ఏక్ పోలీస్ అన్న పోలీసులను అణగదొక్కారని చెప్పారు. హామీల అమలు అడిగిన ఆడబిడ్డలు, ఆశాలను అవమానించారని మండి పడ్డారు. టీఎస్ టీజీగా చేసి చార్మినార్, కాకతీయ కళాతోరణాలను తొలగించారన్నారు. తెలంగాణ బిడ్డలు లాఠీలకు, తూటాలకు ఎదురొడ్డి ఆత్మ బలిదానాలతో ఉద్యమిస్తున్నప్పుడు.. సమైక్య వాదుల పంచనచేరి వంచన చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార అహంకారంతో ఇప్పుడు ఏకంగా అమ్మనే మార్చారని విమర్శించారు. చరిత్రను చెరిపేస్తామన్న భ్రమలో తెలంగాణ ప్రజలను ఏమారుస్తాం అనుకుంటే పొరపాటేనని చెప్పారు. తెలంగాణ అన్నీ గమనిస్తున్నది, కాలంబు రాగానే కాటేసి తీరుతుందన్నారు.

## 46 జీవోపై ప్రభుత్వ వైఖరి ఏంటి?

- పోస్టుల భర్తీ విషయంలో అవలంబించిన విధానం ఏమిటి?
- సరైన కౌంటర్ దాఖలు చేయండి
- తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశం
- తదుపరి విచారణను జనవరి 27కు వాయిదా



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 10:** రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సర్వోన్నత న్యాయ స్థానం సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. తెలంగాణలో 5010 పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ కోసం రేవంత్ రెడ్డి సర్కార్ జీవో నెంబర్ 46ను సవాలు చేస్తూ.. సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు కాగా.. ప్రతివాది అయిన తెలంగాణ ప్రభుత్వానికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన 46 జీవోను సవాలు చేస్తూ.. కొందరు అభ్యర్థులు మొదట హైకోర్టును ఆశ్రయించగా.. వారి వాదనలను రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ మేరకు ఆగస్టు 28వ తేదీన ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వెలువరించింది. దీంతో.. హైకోర్టు తీర్పును సవాలు చేస్తున్న మాటూరి శ్రీకాంత్ సహా.. 74 మంది అభ్యర్థులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్‌పై.. జస్టిస్ అభయ్ ఎస్

వివరాలు 2లో

## ఆటో డ్రైవర్లకు రూ.10 లక్షల ఇన్సూరెన్స్

- ఏడాదికి రూ.5000, ఆడపిల్లల పెళ్లిళ్లకు రూ.1 లక్ష సాయం
- ఆటో డ్రైవర్లపై అరవింద్ కేజ్రీవాల్ హామీల వర్షం




## కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ఎస్ఎం కృష్ణ కన్నుమూత

- సంతాపం తెలిపిన ప్రధాని మోదీ, ప్రముఖులు



## 17న తెలంగాణలో రాష్ట్రపతి పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

RP నిలయం పరిసరాల్లో కోతుల బెడదను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను నియమించాలన్నారు. తేనెటీగలను పట్టుకోవడం ముందుగానే జరిగేలా చూడాలని GHMC అధికారులను ఆదేశించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రాష్ట్రపతి నిలయం సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని, జారీ చేసినవన్నీ ముందుగానే పరిష్కరించేలా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. పోలీసు శాఖ తగిన భద్రతా ఏర్పాట్లు, సరైన ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని సూచించారు. అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో ఫైర్ టెండర్లను ఏర్పాటు చేయాలని కోరారు. వైద్యారోగ్యశాఖ సహాయక సిబ్బందితోపాటు అర్హులైన వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అవసరమైన బారికేడ్లు, ఇతర ఏర్పాట్లు చేయాలని R & B శాఖను ఆదేశించారు. రాష్ట్రపతి బస చేసే ప్రదేశం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని MAUD శాఖను ఆదేశించారు. అన్ని వేదికల వద్ద అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖకు చెప్పారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

ఏళ్లు వెనక్కి పోయిందని.. భట్టి విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని భట్టి వివరించారు. అధికారంలో వచ్చిన వెంటనే ప్రజావాణి ఏర్పాటు చేశామని.. నిరంతర పర్యవేక్షణతో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతుందని భట్టి అన్నారు. అదిలాబాద్‌లో పోడు భూముల పట్టాలకు పరిష్కారం తమ ప్రభుత్వం చూపిందన్నారు. అటవీ ప్రాంతాల్లో నివసించే వారికి సోలార్ పవర్ ఇస్తాం అని భట్టి పేర్కొన్నారు. ప్రజల కోసం నిరంతరం తమ ప్రభుత్వం పని చేస్తుందని హామీ ఇచ్చారు. ప్రజా వాణి మొదలై నేటికీ ఏడాది పూర్తయింది. ఏడాది కాలంలో అనేక సమస్యలకు పరిష్కారం చూపిన ప్రజావాణి.. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో సమస్యలకు పరిష్కారం చూపింది. ఏ శాఖలో సమస్య ఉన్న ప్రజావాణి పరిష్కారం చూపుతుందన్నారు. ఆరోగ్య సమస్యలకు కూడా ప్రజావాణి ద్వారా సంబధిత హాస్పటల్‌కి పంపి చికిత్స చేసుకోవచ్చున్నారు. స్కాలర్షిప్ సమస్యలను ప్రజావాణి తీర్చిందని భట్టి తెలిపారు. గల్ఫ్ కార్మిక బాధితులకు ప్రజావాణి ద్వారా సహాయం అందిందన్నారు.

## 46 జీవోపై ప్రభుత్వ వైఖరి ఏంటి?

(మొదటి పేజీ తరువాయి)

ఓక, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. ఈ క్రమంలోనే.. ప్రతివాదులైన తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. 46 జీవోపై తమ వైఖరి, పోస్టుల భర్తీ విషయంలో అవలంబించిన విధానంపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను జనవరి 27వ తేదీకి వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో.. బాధితుల తరఫు న్యాయవాది ఆధిత్య సోండీ.. కేసు పరిష్కారమయ్యే వరకు ఖాళీగా ఉన్న 900 పోస్టుల భర్తీని నిలిపేయాలని వాధించారు. స్పందించిన సుప్రీం కోర్టు.. తదుపరి విచారణ వరకు వేచిచూడాలని స్పష్టం చేసింది. బాధితుల పక్షాన విచారణకు బీఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్, ఏనుగుల రాకేష్ రెడ్డి కూడా హాజరయ్యారు. అయితే.. పోలీస్ ఉద్యోగాల భర్తీ కోసం జోవో నెంబర్ 46ను తెలంగాణ ప్రభుత్వం జారీ చేయగా.. దాన్ని డిమాండ్ చేస్తూ.. ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులు నిరసనకు దిగిన విషయం తెలిసిందే. జీవో నెంబర్ 46ను రద్దు చేయాలంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ధర్నాలు నిర్వహించారు. కాగా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాటి పరిస్థితులకు అనుగుణంగా జీవో 46 ను తీసుకొచ్చింది. అయితే దీని వల్ల చాలా మంది అర్హులు ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందని పోలీసు ఉద్యోగార్థులు పెద్ద ఎత్తున ఉద్యమం చేశారు. జీవో 46ను రద్దు చేయాలని తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేయడంతో భాదితులు.. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

## ఇండియా కూటమికి మమతాబెనర్జీ నాయకత్వాన్ని సమర్థిస్తున్నా : లాలూప్రసాద్‌యాదవ్

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్ 10:** ఇండియా కూటమికి నాయకత్వాన్ని వహించే విషయంలో బెంగాల్ సీఎం మమతా బెనర్జీకి సపోర్టు ఇస్తున్నట్లు ఆర్జేడీ నేత లాలూ ప్రసాద్ యాదవ్ తెలిపారు. ఇండియా కూటమిని నడిపించే బాధ్యత ఆమెకు అప్పగించాలన్నారు. కూటమికి నాయకత్వం వహించేందుకు రెడీ ఉన్నట్లు తృణమూల్ కాంగ్రెస్ నేత మమతా బెనర్జీ ఇటీవల పేర్కొన్నారు. కూటమి వ్యవహరిస్తున్న తీరుపై ఆందోళన వ్యక్తం చేసిన ఆమె.. అవకాశం వస్తే ఛార్జ్ తీసుకోనున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ అభ్యంతరాలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని, ఇండియా కూటమిని లీడ్ చేసేందుకు మమతాకు అనుమతి ఇవ్వాలని లాలూప్రసాద్ తెలిపారు.



## మరోసారి హస్తినకు సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. కాగా.. మంగళవారం సాయంత్రమే శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఢిల్లీకి పయనం కానున్నారు. అక్కడి నుంచి జైపూర్‌కు వెళ్లనున్నారు. జైపూర్‌లో తమ బంధువుల వివాహ వేడుక ఉండగా.. దానికి రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా హాజరుకానున్నారు. జైపూర్‌లో వివాహ కార్యక్రమానంతరం.. రేవంత్ రెడ్డి మళ్లీ ఢిల్లీకి చేరుకోనున్నట్టు తెలుస్తోంది. ఓవైపు.. బంధువుల పెళ్లికి హాజరవటమే కాకుండా.. మరోవైపు రాజకీయ వ్యవహారాల్లో కూడా రేవంత్ రెడ్డి పాల్గొననున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో.. పలువురు కేంద్ర మంత్రులను కలిసేందుకు ఇప్పటికే రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్లు కూడా తీసుకున్నట్టు సమాచారం. వివిధ పథకాల కింద రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ఆయా శాఖల నుంచి గ్రాంట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రులను కోరే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు.. ఈ మూడు రోజుల పర్యటనలో భాగంగానే.. సీఎం రేవంత్ రెడ్డి ఏఐసీసీ నేతలతో కూడా భేటీ అయ్యే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. పీసీసీ కార్యవర్గం ఏర్పాటుపై చర్చించే అవకాశం ఉండటంతో.. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపా దాస్‌మున్షీ కూడా ఢిల్లీలో అందుబాటులో ఉండన్నట్టు సమాచారం. వీటితో పాటు.. రేవంత్ రెడ్డి ఎప్పుడు ఢిల్లీకి వెళ్లినా వినిపించే.. ఇప్పుడో అప్పుడో అంటూ ఊరించే.. మంత్రివర్గ విస్తరణ అంశం కూడా అధిష్ఠానం దగ్గర ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉండొచ్చన్న చర్చ కూడా జరుగుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో.. ఈ నెలాఖరులోగా మంత్రివర్గ విస్తరణపై ఈసారైనా ఓ నిర్ణయం వెలువడుతుందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. అటు ఫ్యామిలీ టూర్.. ఇటు పొలిటికల్ టూర్ రెండూ కలిపి మూడు రోజుల పాటు రేవంత్ రెడ్డి బిజీబిజీగా గడపనున్న నేపథ్యంలో ఈ పర్యటనకు సర్వత్రా ప్రాధాన్యత సంతరించుకుంది.

## గ్రూప్ 2 పరీక్షలు యథాతథం

(మొదటి పేజీ తరువాయి)

రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) పరీక్షలున్నందున గ్రూప్ 2ను వాయిదా వేయాలని కోరుతూ టీజీపీఎస్సీకి ఇచ్చిన వినతిపత్రంపై స్పందించకపోవడాన్ని సవాలు చేస్తూ ఆర్.జ్యోతి అనే అభ్యర్థితోపాటు వివిధ జిల్లాలకు చెందిన సుమారు 22 మంది అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ పుల్లా కార్తీక్ ఇరు పక్షాల వాదనలు విన్నారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ డిసెంబర్ 16న గ్రూప్ 2 కి సంబంధించి పేపర్ 3, 4 పరీక్షలు ఉన్నాయని, అదేరోజు ఆర్ఆర్‌బీ పరీక్ష కూడా ఉందని అన్నారు. రెండింటికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఒక పరీక్ష రాస్తే మరో పరీక్షను కోల్పోవల్సి వస్తుందని, అందువల్ల గ్రూప్ 2 పరీక్షలను రీషెడ్యూల్ చేయమని కోరుతూ టీజీపీఎస్సీకి నవంబరు 25న వినతిపత్రం ఇచ్చినా పట్టించుకోలేదన్నారు.ఇక మరోవైపు టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది రాజశేఖర్ వాదనలు వినిపిస్తూ.. 783 పోస్టులకు 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని, ఇప్పటికే హాల్‌టికెట్లు కూడా డౌన్‌లోడ్ చేసుకున్నారని తెలిపారు. పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయన్నారు. కేవలం 22 మంది కోసం పరీక్ష వాయిదా వేస్తే కొందరికే ప్రయోజనం ఉంటుందని, మిగతా లక్షల మంది అభ్యర్థులు నష్టపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి పరీక్ష ఏర్పాట్లన్నీ పూర్తయినందున.. ఈ స్థాయిలో పరీక్షలు వాయిదా వేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌పై వివరణ ఇవ్వాలంటూ టీజీపీఎస్సీకి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 6కు వాయిదా వేసింది.కాగా తెలంగాణలో గ్రూప్ 2 పరీక్షల హాల్ టికెట్లు తాజాగా విడుదలయ్యాయి. డిసెంబర్ 15, 16 తేదీల్లో జరగనున్న ఈ పరీక్షల హాల్‌టికెట్లను టీజీపీఎస్సీ తన అధికారిక వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకునేందుకు అందుబాటులోకి లింక్ తీసుకు వచ్చింది. మొత్తం 4 పేపర్లకు ఈ పరీక్షలు ఉంటాయి. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో ఈ పరీక్షలు జరగనున్నాయి. ఈ పోస్టుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 5.51లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరంతా పరీక్షకు హాజరుకానున్నారు. ఇతర సమాచారం కోసం టీజీపీఎస్సీ హెల్ప్‌లైన్ నంబర్లు 040-22445566/23542185/23542187ను సంప్రదించవచ్చు.

## ఆటో డ్రైవర్లకు రూ.10 లక్షల ఇన్సూరెన్స్

- ఏడాదికి రూ.5000, ఆడపిల్లల పెళ్లిళ్లకు రూ.1 లక్ష సాయం
- ఆటో డ్రైవర్లపై అరవింద్ కేజ్రీవాల్ హామీల వర్షం



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్10:** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆటో డ్రైవర్లపై ఆమ్? ఆద్మీ పార్టీ-ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ హామీల వర్షం కురిపించారు. దిల్లీ ఆటో డ్రైవర్లకు రూ.10 లక్షల వరకు లైఫ్? ఇన్సూరెన్స్? ప్రకటించారు. దీంతో పాటు రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా కూడా ప్రకటించారు. అంతేకాకుండా ఆటో డ్రైవర్ల కూతుళ్ల పెళ్లిళ్లకు రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆటోవాలాలకు యూనిఫాం అలవెన్స్? కింద ఏడాదికి రెండు సార్లు రూ.2,500 చొప్పున ఇస్తామని చెప్పారు. ఆటో డ్రైవర్ల పిల్లలకు ఉచిత కోచింగ్ అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు సోమవారం కోండ్లి నియోజకవర్గంలోని ఓ ఆటో డ్రైవర్ కుటుంబ సభ్యులతో కేజ్రీవాల్ మధ్యాహ్న బోజనం చేశారు. అనంతరం ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం హామీలు ప్రకటించారు. ఈ సందర్భంగా 'పూచో' యాప్?ను ప్రారంభించారు అరవింద్ కేజ్రీవాల్. రిజిస్టర్డ్? ఆటో డ్రైవర్ల మొబైల్? నంబర్స్?తో ఓ డేటాబేస్?ను దిల్లీ? ఇంటిగ్రేడెట్ మల్టీ మోడల్ ట్రాన్సిట్ సిస్టమ్? అభివృద్ధి చేసింది. ఈ యాప్ ద్వారా ప్రయాణికులు డ్రైవర్? నంబర్?కు కాల్? చేసి రైడ్ బుక్? చేసుకోవచ్చు.ఇదిలా ఉండగా, దిల్లీలో ఉన్న 70 అసెంబ్లీ స్థానాలకు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికలు జరగనున్నాయి. బీజేపీ, కాంగ్రెస్?తో హోరాహోరీగా పోరాడుతున్న ఆప్?, వరుసగా మూడోసారి అధికారాన్ని దక్కించుకోవాలని తహతహలాడుతోంది.

## తెలంగాణ నేతన్నలకు శుభవార్త

- త్వరలోనే చేనేత రుణమాఫీ
- మంత్రి తుమ్మల కీలక ప్రకటన



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 10:** తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని వ్యవసాయ, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటికే రూ.2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేసినట్లు చెప్పారు. మొత్తం 4 విడతల్లో దాదాపు 25 లక్షల రైతుల అకౌంట్లలో రూ.22 వేల కోట్ల నగదు జమ చేసినట్లు చెప్పారు. తాజాగా... తెలంగాణలోని నేతన్నలకు సైతం మంత్రి శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో చేనేత రంగం సమగ్రాభివృద్ధికి రూ.238 కోట్లతో చేనేత అభయహస్తం పథకాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. అన్నదాతల మాదిరిగానే చేనేత కార్మికులకూ రుణమాఫీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించామన్నారు. ఆర్థిక శాఖ నుంచి ఆమోదం రాగానే చేనేత రుణమాఫీ అమలుచేస్తామన్నారు. ' చేనేత కార్మికులకు నిరంతర ఉపాధి కల్పనకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. అన్ని ప్రభుత్వశాఖలు తమ అవసరాల కోసం చేనేత వస్త్రాలను టెస్కో ద్వారానే కొనుగోలు చేయాలి. ప్రైవేటుసంస్థల వద్ద కొనుగోలు చేస్తే కఠినచర్యలు తీసుకుంటాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేనేత, జౌళి శాఖకు సంబంధించిన బకాయిలను చెల్లించలేదు. దాంతో ఆ భారం మా ప్రభుత్వంపై పడింది. రాష్ట్రంలోని కార్మికుల సంక్షేమం కోసం బతుకమ్మ చీరలు, ఇతర పథకం కింద రూ.428 కోట్లు విడుదల చేశాం. నేతన్నకు చేయూత పథకం కింద మరో రూ.290.09 కోట్ల బకాయిలు విడుదల చేశాం. మరమగ్గాల పథకం కింద చేనేతలను ఆదుకునేందు రూ.5.45 కోట్లు, 10 శాతం నూలు సబ్సిడీ కింద మరో రూ.37.49 కోట్లు, పావలావడ్డీ కింద రూ.1.09 కోట్లు చేనేతల సంక్షేమానికి విడుదల చేశాం.' అని మంత్రి తుమ్మల వెల్లడించారు. చేనేత కార్మికుల ఉపాధి కోసం.. ప్రతి ఏడాది 64.70 లక్షల మంది స్వయంసహాయక సంఘాల మహిళలకు రెండు చొప్పున ఏకరూప చీరల పంపిణీ పథకాన్ని చేపట్టనున్నట్లు చెప్పారు. జాతీయ చేనేత సాంకేతిక సంస్థ కి త్వరలోనే శాశ్వత క్యాంపస్ నిర్మాణాన్ని ప్రారంభిస్తామని స్పష్టం చేసారు. చేనేతలను ఆదుకుంటామని.. వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి తుమ్మల వెల్లడించారు.

## కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ఎస్‌ఎం కృష్ణ కన్నుమూత

- సంతాపం తెలిపిన ప్రధాని మోదీ, ప్రముఖులు

**తొలి అక్షరం/బెంగళూరు,డిసెంబర్10:** కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ఎస్ఎం కృష్ణ (92) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మంగళవారం తెల్లవారుజామున బెంగళూరులోని సదాశివనగర్‌లో తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన స్వగ్రామం మద్దూరులోని సోమనహళ్లిలో బుధవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఎస్?ఎం కృష్ణ మృతి నేపథ్యంలో కర్ణాటక ప్రభుత్వం 3 రోజులు సంతాప దినాలుగా ప్రకటించింది. పూర్తి అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఎస్?ఎం కృష్ణ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం తెలిపారు. 'కృష్ణ ఒక అద్భుమైన నేత. అన్ని వర్గాల ప్రజల నుంచి అభిమానాన్ని అందుకున్నారు. తన జీవితాంతం ఇతరుల కోసం పాటు పడ్డారు. కర్ణాటక సీఎంగా అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయి. ప్రత్యేకంగా మౌలిక సదుపాయల కల్పనపై ఆయన ఎక్కువ దృష్టి సారించారు. ఎస్ఎం కృష్ణలో గొప్ప పాఠకుడు, ఆలోచనాపరుడు ఉన్నారు' అని ఎక్స్? వేదికగా తెలిపారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు పలువురు నేతలు ఎస్?ఎం కృష్ణ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మైసూర్‌లోని మహారాజా కళాశాలలో ఎస్ఎం కృష్ణ పట్టభద్రుడయ్యారు. బెంగళూరులోని ప్రభుత్వ న్యాయ కళాశాలలో చదివారు. ఆ తర్వాత కాంగ్రెస్‌లో గుర్తింపు పొందారాయన. 1971- 2014 వరకు, అతను వివిధ సమయాల్లో లోక్‌సభ, రాజ్యసభ సభ్యునిగా సేవలందించారు. డిసెంబర్ 1989 నుండి జనవరి 1993 వరకు కర్ణాటక అసెంబ్లీ స్పీకర్‌గా కూడా పని చేశారు. ఆ తర్వాత ఎస్ఎం కృష్ణ 1999-2004 వరకు కర్ణాటక 16వ ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. ఆయన హయాంలో ఐటీ ఇండస్ట్రీలో అభివృద్ధిలోకి వచ్చింది. ఆ తర్వాత 2004-2008 వరకు మహారాష్ట్ర గవర్నర్‌గా, కేంద్ర విదేశాంగ మంత్రిగా పని చేసిన అనుభవం ఆయన సొంతం. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం రావడం, కర్ణాటకలో మారిన పరిస్థితుల నేపథ్యంలో 2017 మార్చిలో బీజేపీలో చేరారు. చివరిసారిగా 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీలో చేరినప్పుడు బహిరంగంగా ప్రచారం చేశారు. ఆ తర్వాత ఆయన క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకున్నారు. కర్ణాటక అభివృద్ధికి ఆయన చేసిన సేవలు అన్నీఇన్నీ కావు.



## మీ పనైపోయింది బిడ్డా ..

- అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ నేతలు కళలు కంటున్నారు
- బీఆర్ఎస్ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- తెలంగాణ తల్లి విగ్రహంపై అధికార-విపక్షాల మధ్య మాటల యుద్ధం

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 10:** తెలంగాణ తల్లి విగ్రహంపై అధికార-విపక్షాల మధ్య మాటల యుద్ధం కంటిన్యూ అవుతోంది. బీఆర్ఎస్ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. మీరు అధికారంలోకి వస్తామని కళలు కంటున్నారని, మీ పనైపోయింది బిడ్డా తనదైన శైలిలో వ్యాఖ్యానించారు. రాజకీయం కోసం బీఆర్ఎస్ దిగజారి మాట్లాడుతోందని ఆరోపించారు యెన్నం శ్రీనివాస్ రెడ్డి. ముఖ్యంగా కవిత, కేటీఆర్ మరింత దిగజారి మాట్లాడుతున్నారని విమర్శలు గుప్పించారు. చట్టసభల ద్వారా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశామని, విగ్రహం టచ్ చేసి చూడండంటూ కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావుకు ఛాలెంట్ విసిరారు. తెలంగాణ తల్లి విగ్రహం ఇప్పుడు తెలంగాణ ప్రజల సొంతమన్నారు. తెలంగాణ తల్లి ఆవిష్కరణ జరిగి ప్రజలు సంతోషంగా ఉన్నారని, తెలంగాణ తల్లికి మట్టి గాజులే ఉంటాయి, ఆభరణాలు ఉండవన్నారు. కవిత మాటలు మరోలా ఉన్నాయన్నారు. అందుకే తెలంగాణ తల్లిలో బీదరికం కనిపిస్తోందన్నారు.కేసీఆర్ అనాడు ఏర్పాటు చేసిన విగ్రహం కేవలం శ్రామికవర్గానికి సంబంధం లేకుండా ఉందంటూ అభ్యంతరాలు వచ్చాయన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం విషయంలో కేసీఆర్ అధికారికంగా జీవోలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేళ్లలో అసెంబ్లీ అంటే ఫామ్‌హౌజ్, సెక్రటేరియేట్ అంటే ప్రగతి భవన్‌గా భావించిందన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే తెలంగాణ తల్లి విగ్రహాన్ని గాంధీభవన్ తరలిస్తామని నేతలు చెప్పడంపై మండిపడ్డారు యెన్నం శ్రీనివాస్ రెడ్డి.



## రాజీ మార్గమే" రాచమార్గం": ఎస్సై చిర్ర రమేష్ బాబు..

**- ఈనెల 14న జాతీయ లోక్ అదాలత్...**




**తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్10:** రాజీ మార్గమే రాచమార్గమని స్థానిక ఎస్సై,చిర్ర రమేష్ బాబు.. అన్నారు.మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ, ఇరువర్గాలకు చెందిన కాక్షిదారులు సమస్యను రాజీతో పరిస్కరించుకోవచ్చన్నారు.ఇందులో భాగంగానే జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అన్ని కోర్టు ప్రాంగణాల్లో ఈనెల 14వ తేదీన "జాతీయ లోక్ అదాలత్"కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ భూవివాధా లు,వాహన ప్రమాదపరిహారం కేసులు, చిట్ ఫండ్ కేసులు,వైవాహిక కేసులు,ఆస్తితగాదాలు,అన్నిరకాల ట్రాఫిక్ కేసులు,కాగా అన్ని రకాల రాజీ పడదగిన సివిల్,క్రిమినల్ కు సంబంధించిన కేసులు జాతీయ లోక్ అదాలత్ నందు ఇరు వర్గాల కక్షీదారులు అంగీకారయోగ్యమైన పిమ్మట సత్వర పరిష్కారం పొందవచ్చున్నారు.ఈ అవకాశమును కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై రమేష్ బాబు కోరారు.

## 25 కింటాలు బియ్యం పట్టివేత

**- ఇద్దరిపై కేసు నమోదు: సురేష్**



**తొలి అక్షరం/నరసింహుల పేట డిసెంబర్ 10:** నరసింహులపేట మండలంలోని పెద్దనాగారం ఊరు శివారు వద్ద వాహనాలు తనిఖీచేస్తున్న క్రమంలో ట్రాలీ ఆటోను తనిఖీ చేయగా అందులో పిడిఎస్ బియ్యం ఉండడంతో ఆటోలో బియ్యం తరలిస్తున్న నరేష్. జాటోత్ సురేష్ లపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై సురేష్ తెలిపారు అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు పంపిణీ చేస్తున్న 25 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రేషన్ డీలర్లు అక్రమంగా రేషన్ బియ్యాన్ని అమ్మినట్లు తెలిస్తే రేషన్ షాప్‌పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రేషన్ బియ్యాన్ని ఎవరైనా కొనుగోలు చేసినా వారికి కఠిన శిక్ష పడుతుందన్నారు. అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకన్న. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు


## పనికిర గ్రామ అంబేద్కర్ యువజన నూతన నిర్మాణ సంఘం ఏర్పాటు



**తొలి అక్షరం/డిసెంబర్10,(నెక్కొండ):** మండల కేంద్రంలోని స్థానిక పనికిరా గ్రామంలో అంబేద్కర్ విగ్రహ కమిటీ నిర్మాణ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షుడిగా చెరుకు సుధాకర్, ఉపాధ్యక్షుడిగా చెరుకు కళ్యాణ్, కార్యదర్శిగా చెరుకు సందీప్,క్యాషియర్ చెరుకు శ్రీనాథ్ గౌరవ అధ్యక్షులుగా చెరుకు తరుణ్,సలహాదారులు చెరుకు సంపత్, దంతాల అనిల్, మరియు సంఘ సభ్యులుగా చెరుకు అశోక్ కరుణాకర్, యూత్ సభ్యులు,చెరుకు శ్రావణ్ రడపాక రమేష్, దంతాల అఖిల,చింతల ప్రణయ్, చెరుకు రాజశేఖర్,చెరుకు జీవన్,లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# ధరణి పోర్టల్‌లో పెండింగ్ దరఖాస్తుల సమస్యలను పరిష్కరించాలి

- **ధరణి పోర్టల్‌ను దుర్వినియోగం ఆరోపణలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి**
- **ఎఫ్‌ఎల్డిఐ నేషనల్ ప్రెసిడెంట్,మీర సంగీత మండలి అధ్యక్షులు పింగళి వేంకటేశ్వర రావు**




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్10:** ధరణి పోర్టల్ లో పెండింగ్ దరఖాస్తుల సమస్యలను పరిష్కరించాలనీ ఫెడరేషన్ ఆఫ్ ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్స్ ఆఫ్ ఇండియా నేషనల్ ప్రెసిడెంట్, మీర సంగీత మండలి అధ్యక్షులు పింగళి వేంకటేశ్వర రావు ప్రభ్యుత్వని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో ధరణి పోర్టల్‌ను దుర్వినియోగం చేశారనే ఆరోపణలతో తెలంగాణలో భూపరిపాలన వ్యవస్థ పారదర్శకత జవాబుదారీతనంపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయనీ ఫెడరేషన్ ఆఫ్ ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్స్ ఆఫ్ ఇండియా నేషనల్ ప్రెసిడెంట్,మీర సంగీత మండలి అధ్యక్షులు పింగళి వేంకటేశ్వర రావు ఆవేద వ్యక్తం చేస్తున్నారు. ఈ సంధ్బంగా ఆయన తొలి అక్షరం తో ముఖాముఖి తన అభిప్రాయాన్ని తెలియజేశారు.తెలంగాణ రాష్ట్రంలో భూ లావాదేవీలను క్రమబద్ధీకరించడానికి అదేవిధంగా అక్రమాలను నిరోధించడానికి ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ ను పార్టీలు మారిన రాజకీయ నాయకులతో సహా ప్రభావవంతమైన వ్యక్తుల అవకతవకల కారణంగా సవాళ్లను ఎదుర్కొన్నట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. **చట్టవిరుద్ధమైన భూ లావాదేవీలు:** భూమి రికార్డుల్లో అనధికారిక మార్పులు చోటుచేసుకుంటున్నాయని అన్నారు.దీని ఫలితంగా నిజమైన యజమానులకు తెలియకుండా లేదా సమ్మతి లేకుండా ఆస్తులను తప్పుడు బదిలీలు, విక్రయాలు జరుగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయనీ పేర్కొన్నారు.శక్తివంతమైన వ్యక్తులు భూములను లాక్కోవడానికి వ్యవస్థను ఉపయోగించుకున్నారని,భూ యజమానులు శక్తిహీనులుగా వారి ఆస్తులను తిరిగి పొందలేకపోతున్నారని నివేదికలు సూచిస్తున్నాయనీ తెలిపారు. **రికార్డుల మానిప్యులేషన్:** సిస్టమ్ డిజిటల్ స్వభావం,సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఉద్దేశించినప్పటికీ, ప్రభావవంతమైన సంస్థలకు అనుకూలంగా యాజమాన్య వివరాలను మార్చడానికి ఉపయోగించబడుతుందని నివేదించబడింది. **పౌరులపై ప్రభావం:** ఈ చర్యలు అనేక మంది వ్యక్తులు కుటుంబాలను బాధలో పడవేసాయి,వారి హక్కు భూములను పొందలేకపోయాయి లేదా న్యాయపరమైన ఆశ్రయాన్ని సమర్థవంతంగా కొనసాగించలేకపోయాయనీ పీవీ రావు అన్నారు. **రాజకీయ ప్రమేయం:** రాజకీయ నాయకుల ప్రమేయం ఆరోపణలు, ముఖ్యంగా పార్టీలు మారిన వారు, వ్యవస్థను తారుమారు చేయడానికి అధికారాన్ని మరియు ప్రభావాన్ని దుర్వినియోగం చేసే అవకాశం ఉందని సూచిస్తున్నారు. **ప్రజా ఆందోళనలు డిమాండ్లు:** భూమి రికార్డులు లావాదేవీల స్వతంత్ర ఆడిట్‌లతో సహా ధరణి పోర్టల్ పనితీరులో మరింత పారదర్శకత కోసం పౌరులు పిలుపునిచ్చారు. **జవాబుదారీతనం:** రాజకీయాలకు అతీతంగా రికార్డులను తారుమారు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తోంది. **హక్కుల పునరుద్ధరణ:** తమ భూమిపై హక్కులను పునరుద్ధరించాలని,పోర్టల్ దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాలని బాధిత వ్యక్తులు అధికారులను కోరుతున్నారు. **వ్యవస్థాగత సంస్కరణలు:** ధరణి పోర్టల్‌లో మెరుగైన భద్రతా చర్యలు, క్రమమైన పర్యవేక్షణ ఫిర్యాదుల పరిష్కార విధానాల వంటి లొసుగులను పూడ్చేందుకు సంస్కరణల కోసం వాటాదారులు వాదిస్తున్నారు.ఈ సమస్యలను పరిష్కరించడానికి, ప్రభుత్వం నిష్పక్షపాతంగా విచారణలు నిర్వహించడం, దోషులను బాధ్యులను చేయడం బాధిత పౌరులకు న్యాయం జరిగేలా చేయడం ద్వారా నిర్ణయాత్మకంగా వ్యవహరించాలి. ధరణి పోర్టల్‌పై ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించడం అనేది న్యాయమైన సమర్థవంతమైన భూ నిర్వహణకు సాధనంగా దాని విశ్వసనీయతకు చాలా అవసరం అని పీవీ రావు అన్నారు.

## గుడిపూడి రాధాకృష్ణ ఆధ్వర్యంలో బిజెపి సంస్థాగత ఎన్నికల పర్వం-2024 నియోజకవర్గ స్థాయి కార్యశాల సమావేశం

- **ముఖ్యఅతిథిగా గోగుల రాణా ప్రతాపరెడ్డి**






**తొలి అక్షరం/నర్సంపేట, డిసెంబర్ 10:** నర్సంపేట పట్టణం వాసవి కళ్యాణ మండపంలో భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల పర్వం-2024 జిల్లా కో-రిటర్నింగ్ ఆఫీసర్ గుడిపూడి రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంస్థాగత ఎన్నికల పర్వం-2024 నియోజకవర్గ స్థాయి కార్యశాలకు ముఖ్య అతిథిగా హాజరైన సంస్థానత ఎన్నికల పర్వం జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ వేముల నరేందర్ రావు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ... ఇప్పటివరకు నర్సంపేటలో నియోజక వర్గంలో 27 వేల పైచిలుకు సభ్యత్వాలు జరిగాయని ఇందుకోసం కష్టపడ్డ ప్రతి ఒక్క భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేశారు అదే ఉత్సాహంతో ఈనెల 15వ తేదీ వరకు బూత్ కమిటీలను 100% పూర్తిచేసి మండల ఎన్నికల పర్వం కు అర్హత సాధించాలని తెలియజేశారు. అలాగే క్రియాశీల సభ్యత్వం పొందాలను కునే వారు కనిసం 25 మందిని పార్టీ సభ్యత్వాన్ని ఇప్పించి క్రియాశీల సభ్యత్వం పొందాలని తెలియజేశారు. అనంతరం వారు బూత్ కమిటీల అర్హత మరియు క్రియాశీల సభ్యత్వ దరఖాస్తులను పరిశీలించి తదుపరి చేయవలసిన కార్యాచరణను మండల అధ్యక్షులకు మండల ఎన్నికల అధికారులకు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట కాంటెస్ట్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారావు,జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్,జిల్లా క్రియాశీల సభ్యత్వ ఇన్చార్జి ఎరుకల రఘునా రెడ్డి,జిల్లా సంస్థగత ఎన్నికల కో-రిటర్నింగ్ ఆఫీసర్ గడ్డల కుమార్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు,దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామ్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ట రామచంద్ర రెడ్డి,ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు బానోతు వీరన్న, జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్,నర్సంపేట పట్టణ కౌన్సిలర్లు జుర్రు రాజు యాదవ్,బోడ గొల్య నాయక్,రూరల్ మండలం అధ్యక్షులు గంగిడి మహేందర్ వివిధ మండలాల అధ్యక్షులు కార్యదర్శులు ప్రధాన కార్యదర్శిలు ఇన్చార్జులు.మండల నాయకులు పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం

- **తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ పాఠశాలలో పండ్లు పంపిణీ**



**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 10:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ బాలికల పాఠశాలలో నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ చిల్డ్రన్స్ ఎన్విరాన్మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకొని ఎన్ హెచ్ ఆర్ సి డబ్ల్యూ ఈవో చైర్మన్ మహమ్మద్ మైనుద్దీన్ ఆదేశాల మేరకు 200 మంది విద్యార్థులకు ఎన్, హెచ్, ఆర్, సి, డబ్ల్యూ ఈ ఓ నర్సంపేట నియోజకవర్గం అధ్యక్షులు బొమ్మెర యాదాద్రి, నర్సంపేట నియోజకవర్గం ఇన్చార్జి జనరల్ సెక్రెటరీ నర్మెట యాదగిరి ,ల ఆధ్వర్యంలో పండ్లను పంపించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా హక్కు చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై మానవ హక్కుల రవాణాపై విద్యార్థులకు పలు సూచనలు సలహాలు చేస్తూ వారి యొక్క హక్కులను వినియోగించుకునే విధంగా పలు సూచనలు సలహాలు అందించారు. బడి బయట ఉన్న విద్యార్థులను బడిలో చేర్పించే విధంగా చూడాలని అన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి పాఠశాలకు ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రక్యతలు తీసుకువచ్చి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని,వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి, ఈసీ నెంబర్ కడుదురి హైమ, ఎన్ హెచ్ ఆర్ సి వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మొగసాని శంకర్, తడుగుల రాజు, పాఠశాల ఉపాధ్యాయురాలు ఏటీపీ ప్రతిభ, భవాని, నాగమణి, రజిత, సుమలత, సంధ్య, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు



**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 10:** వరంగల్ జిల్లా నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ సొంటి రెడ్డి యమున రంజిత్ రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు నర్సంపేట టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్కీ అశోక్, నెక్కొండ మండల బీ సీ సెల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదాటి శ్రీనివాస్, చిన్న కొర్పోల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగపురి చంద్రమౌళి గౌడ్,కొయ్యడ అయిలయ్య గౌడ్, చింతల వేణు గోపాల్ గౌడ్, ఆత్మకూరి శ్రీనివాస్ ఎల్, ఐ, సి. బత్తిని ఎల్లయ్య,ఆత్మకూరి ఎర్ర సారయ్య, కొయ్యడ రాజు గౌడ్, అన్నబోయిన రాజు, ఆత్మకూరి శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్ చిన్న కొర్పుల్ నెక్కొండ మాజీ సర్పంచ్ ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో మరెన్నో పుట్టిన రోజులు వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటూ ఆర్థిక శుభాకాంక్షలుతెలియజేయడం జరిగింది.

## తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించడం గర్వకారణం: శ్రీనివాస్ దయ్యాల కురుమ



**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 10:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని పెద్ద కొర్పోల్ గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర కురుమ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి దయ్యల శ్రీనివాస్ కురుమ. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఉద్యమకారులను,కవులను, కళాకారులని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించడం ఘమనార్హం, గర్వించదగిన విషయమని పేర్కొన్నారు. సచివాలయంలో పాశం యాదగిరి, ఎక్కా యాదగిరి రావులకు ఫుచర్ సిటీలో 300 గజాల ఇంటి స్థలంతో రూ.కోటి నగదు, తామర పత్రం అందిస్తామని సీఎం ప్రకటించడం హర్షనియమన్నారు. ఈ సందర్భంగా గన్ పార్క్ దగ్గర పాశం యాదగిరి, ఎక్కా యాదగిరి రావులకు మోటికే చంద్రశేఖర్, పలువురు ఉద్యమకారులు, జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్ఛం, శాలువ కప్పి శుభాకాంక్షలుతెలిపారు. కార్యక్రమంలో కడకంచి వెంకటేష్, కౌడే సమ్మయ్య,మోటికే చంద్రశేఖర్ , తదితరులుపాల్గొన్నారు.

# సర్వ శిక్షణ అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి..!!

**● సిపిఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు డిమాండ్..**



**తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్ 10:**సర్వ శిక్షణ అభియాన్ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఎంనెల్లికుదురు మండల కార్యదర్శి ఇస్సంపల్లి సైదులు డిమాండ్ చేశారు.మంగళ వారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం సర్వ శిక్షణ అభి యాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారించడంలో విఫలం చెందిందని విమర్శించారు.నేడు పరిపాలిస్తున్న ప్రభుత్వం సాక్షాత్తుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఆందోళన చేస్తున్న కార్యక్రమంలో పాల్గొని గంట సేపట్లో చాయ్ తాగే అంత లోపల మీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నేడు సమ్మె చేస్తున్న ఉద్యోగస్తులను ఏమాత్రం పట్టించుకోవడంలేదని అన్నారు. 20 సంవత్సరాలుగా సాలిచాలని వేతనాలతో ఉద్యోగం నిర్వహిస్తూ జీవనం గడుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.తక్కువ వేతనాలతో ఎక్కువ పని చేయించుకుంటూ వారి సమస్యలు పరిష్కరించక పోవడంవలనసమ్మెలో దిగడం వలన విద్యా వ్యవస్థ ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కరించడంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన వస్తుందని అన్నారు. తక్షణమే వారి సమస్యలు పరిష్కరించుకుంటే వివిధ పార్టీల ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన పోరాటం నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన బి.ఆర్.ఎస్.నాయకులు



**తొలి అక్షరం/చెన్నారావుపేట డిసెంబర్ 10:** తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలు మార్చినందుకు నిరసనగా బి.ఆర్.ఎస్.పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించినట్లు బి.ఆర్.ఎస్.యూత్ విభాగం మండల ఇంచార్జి కంది కృష్ణ చైతన్య రెడ్డి,జెడ్పి మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎండి.రఫీలు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్పు తీసుకొస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కాక పేర్లు మార్చుడు, విగ్రహం రూపురేఖలు మార్చి హామీలు అమలు చేయట్లేదని విమర్శించారు.కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చూడాలనే కాంగ్రెస్ పాలకులు తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చారని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టి అన్ని హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సమ్మ నాయక్,మాజీ ఎంపిటిసి దారావతు శ్రీను,మండల బి.ఆర్.ఎస్.పార్టీ ఉపాధ్యక్షుడు కుసుమ నరేందర్,మండల ప్రధాన కార్యదర్శి నమిడ్ల సురేష్,గ్రామ బి.ఆర్.ఎస్.అధ్యక్షుడు కందకట్ల సాంబయ్య,సీనియర్ నాయకులు రాజలింగం,నర్మెట్ట సాంబయ్య,పోలేపల్లి రమేష్,మేకల సదయ్య,జంగిలి కిరణ్,మంద చిన్ను,జంగిలి రాజేష్,జంగిలి సతీష్,ములుక సాంబయ్య,బాలాజీ,అశోక్,దేవ రాజ్,తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డిఎస్పీ తిరుపతి రావు

**తొలి అక్షరం/కేసముద్రం డిసెంబర్ 10:** పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంచే విధంగా విధులు నిర్వర్తించాలని మహబూబాబాద్ డిఎస్పీ ఎన్.తిరుపతిరావు తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఈరోజు కేసముద్రం పోలీస్ స్టేషన్ ను మహబూబాబాద్ డిఎస్పీ ఎన్.తిరుపతిరావు తనిఖీ చేశారు. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరుచేసిన కిట్ ఆర్టికల్స్ ను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని అధికారులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగి కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను సబ్ ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను అయన పరిశీంచారు. అనంతరం డిఎస్పీ గారు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాలమేరకు కేసముద్రం పోలీస్ స్టేషన్ తనిఖీ చేయడం జరిగింది అన్నారు. ప్రజల పట్ల అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు. నీజాయితీ తో పనిచేయాలని, పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ట లకు భంగం కలిగించే విధంగా వ్యవహారిస్తే అధికారుల నుండి క్రమశిక్షణ చర్యలు తప్పవని తెలిపారు. ఈ తనిఖీల్లో తో రూరల్ సీఐ సరవయ్య, కేసముద్రం ఎస్.ఐ మురళీధర్ తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





# బాలిక శిశు విద్య విషయక క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన



**తొలి అక్షరం/దంతాలపల్లి డిసెంబర్ 10:** బాలిక శిశు విద్యావిషయక క్లబ్ ప్రతి నెల నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఈ రోజు మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి పోలీస్ బృందం వారిచే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాట్ల లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య అధ్యక్షతన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రస్తుతం ఎదుగుతున్న పిల్లలు అవగాహన లోపం వల్ల సెల్ ఫోన్ లు వాడుతూ, ఆన్లైన్ గేమ్స్ ఆడడం, ఇన్స్టాగ్రామ్ వాడడం, ఫేస్ బుక్ లాంటివి వాడడం వల్ల ఇవి వాళ్ళ జీవితాలు, చదువుల పై ప్రభావం చూపి చిన్న తనం లో అనేక చెడు అలవాట్లకు లోనై జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, తద్వారా వారి లక్ష్యం చేరుకో లేక పోతున్నారని వివరించారు. ఏ ఎస్ ఐ చందర్ గారు మాట్లాడుతూ అంతర్జాలంకు అలవాటు పడి చెడి పోతున్నారని, బాగా చదువుకొని తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ మహిళా కానిస్టేబుల్ జ్యోతి అమ్మాయిలు, అబ్బాయిలను ఉద్దేశించి మాట్లాడుతూ ఫోక్సో చట్టం ప్రకారం మగ పిల్లలు అమ్మాయిలను ఏ విధంగనైనా అసభ్యకరంగా ఇబ్బంది పెట్టిన జైలు పాలు అవుతారని, భవిష్యత్తులో వారు తమ మంచి భవిష్యత్తును కోల్పోతారని, చదువు చెప్పే గురువులను గౌరవించాలని, సెల్ ఫోన్ కు అలవాటు పడడం వల్ల చెడు వ్యసనాలకు లోనై తల్లిదండ్రులకు అన్యాయం చేయొద్దని, బాగా చదువుకొని అమ్మ నాన్న ల గౌరవాన్ని కాపడి గొప్ప స్థాయికి ఎదగాలని వివరించారు. కానిస్టేబుల్స్ షఫీ, ప్రకాష్ రాజ్, పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్, స్వప్న, రమేష్, సునీత, ప్రేమకుమార్,రామయ్య, సాయి కుమార్, రోషిణి, యాకస్వామి, రుచిత తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి..

**● సిపిఎం సర్వేలో జూనియర్ కళాశాల,పాఠశాలల పలు సమస్యలు..**



**తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్ 10:**నెల్లికుదురు మండల కేంద్రములో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి ఇస్సంపల్లి సైదులు డిమాండ్ చేశారు.నెల్లికుదురు మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల వివిధ పాఠశాలలలో నెలకొన్న సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో సమగ్ర సర్వే నిర్వహించారు. అనంతరం మండల కార్యదర్శి ఇసం పెల్లి సైదులు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో వివిధ పాఠశాలలో పేరుకపోయిన మౌలిక సదుపాయాలు కోకోలోలుగా ఉన్నాయని తక్షణమే వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తరగతి గదులు సరిపడలేక విద్యార్థులకు ల్యాబ్ రూములు సరిగా లేకపోవడం వలన విద్య వ్యవస్థ కుంటు పడుతుందని మూత్రశాలలు మరమ్మతులు చెయాలని కాలేజీలో వాటర్ ప్లాంటు ఉండికూడ నిరూపయోగకరంగా ఉందని దానిని రీపెరు చెయించి విద్యార్థులకు మంచినీటి సౌకర్యం కల్పించాల న్నారు.ముఖ్యంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చదువుకున్న విద్యార్థులకు నెల్లికుదురు మండల కేంద్రంల్లో హస్టల్ వసతి లేకపోవడం వల్ల నెల్లికుదురు జూనియర్ కాలేజీలో చదువుకునే విద్యార్థులు తోర్రూర్ లో ఉంటూ నెల్లికుదురుకు వస్తున్నారని తక్షణమే నెల్లికుదురు మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ సదుపాయం కల్పించాలని కోరారు.కాలేజీలో నైట్ వాచ్మెన్లు అటెండర్ నియమించాల న్నారు.కళాశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా చేసి సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సర్వే కార్యక్రమంలో హెచ్చు అశోక్ రాజేష్. రాము,అనిల్, రంజిత్ అన్వేష్ ,నవీన్ ,నరేందరు, బిక్షం ,గణేష్ ,సోమన్న ,చరణ్ గణేష్, నరేందర్ ,తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహాలు మార్చడం కాదు...ప్రజల బతుకుల్లో వెలుగు నింపి చూపండి...!

**● బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దేవేందర్**



**తొలి అక్షరం/నర్సింహులపేట డిసెంబర్ 10:** తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ తల్లి విగ్రహాల రూపు మార్చడం కాదని, పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపి చూపాలని మండల బిఆర్ఎస్ పార్టీఅధ్యక్షులు మైదం దేవేందర్ అన్నారు.బీఆర్ఎస్ పార్టీ కార్య నిర్వహణ అధ్యక్షులు కేటీఆర్ పిలుపుమేరకు మంగళవారం మండల పార్టీ ఆధ్వర్యంలో డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ ఆదేశాలతో మండలం కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న నియంత పోకడలు నశించాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని సూచించారు.ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల ను అమలు చేయాలని లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సుధీర్ రెడ్డి.బిఆర్ఎస్ జిల్లా నాయకులు బండి రమేష్. గ్రామ పార్టీ అధ్యక్షులు కే జగదీశ్వర్. పటేల్ రామన్న గౌడ్. రవీందర్ రెడ్డి. వీరస్వామి. మాజీ వైస్ చైర్మన్ దేవేందర్ నాయక్. నరసింహారెడ్డి.నాయకులు సత్తిరెడ్డి. జొన్న గడ్డల వెంకన్న. దేవయ్య. కార్యకర్తలు తోపాటు తదితరులు పాల్గొన్నారు.



# చెన్నారావుపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డిసిపి రవీందర్





**తొలి అక్షరం/చెన్నారావుపేట,డిసెంబర్ 10:** చెన్నారావుపేట మండల కేంద్రం లోని స్థానిక పోలీస్ స్టేషన్ లో నర్సంపేట ఏసీపి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం డీసీపీ రవీందర్ చెన్నారావుపేట పోలీస్ స్టేషన్లో తనిఖీల్ నిర్వర్తించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా స్టేషన్ లోని పలు రికార్డులను,స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించి సిబ్బందితో మాట్లాడడం జరిగింది. అదేవిధంగా పోలీసులు సమాజ నిస్వార్థ సేవకులుగా ప్రజల యొక్క మన్ననలను పొందాలని, సమాజానికి విఘాతం కలిగించేటువంటి ఎవరినైనా ఉపేక్షించకూడదని లా అండ్ ఆర్డర్ పరిరక్షణ ధ్యేయంగా విధులు నిర్వర్తించాలని తెలియజేయడంతో పాటు పలు సూచనలనతో పాటు పలు సమస్యలపై చర్చించడం జరిగింది.ఏసీబీ కిరణ్ కుమార్,సీఐ చంద్రమోహన్,ఎస్సై రాజేష్ రెడ్డి, ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో జరిగిన పోటీలో సమ్మయ్యకి తృతీయ బహుమతి



**తొలి అక్షరం/నరసింహులపేట డిసెంబర్ 10:** 6వ జాతీయ సీనియర్ సిటిజన్స్ ఓపెన్ ఛాంపియన్ షిప్ 65 సంవత్సరాల పురుషుల మరియు స్త్రీల విభాగంలో హైదరాబాదులో జరిగిన ఉస్మానియా యూనివర్సిటీ గ్రౌండ్లో పోటీలు నిర్వహించగా ఈ పోటీలలో నరసింహుల పేట మండల కేంద్రానికి చెందిన సమ్మట సమ్మయ్య గౌడ్ తృతీయ బహుమతి కైవసం చేసుకోవడం జరిగింది. నరసింహుల పేట తహసిల్దార్ మరియు స్థానిక ఎస్సై అతనికి కృతజ్ఞతలు తెలిపి సత్కరించడం జరిగింది



# ఆటలతో మంచి క్రమశిక్షణ పట్టుదల విద్యార్థులు పెంపొందించుకోవాలి

● యువతకు పిలుపునిచ్చిన ఎంపీడీవో క్రాంతి



**తొలి అక్షరం/కేసముద్రం డిసెంబర్ 10:** మండల స్థాయి సీఎం కప్ క్రీడలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం విలేజ్ నందు మంగళవారం నాడు ఎంపీడీవో ప్రారంభించారు. ఈ సందర్భగా ఎంపీడీవో మాట్లాడుతు విద్యార్థులు శారీరక అభ్యాసనం వదిలేసి సెల్ ఫోన్ లకు అలవాటై చెడు ధోరణిలకు లోన్ అవుతున్నారని పేర్కొన్నారు. ఇదే సందర్భంలో ఆటలతో మంచి ఒరవడి పట్టుదల క్రమశిక్షణ పెంపొందించుకోవలని తెలియజేశారు. తద్వారా ఐక్యత మంచి స్వభావం కలిగి ఉండవచ్చని సందేశానిచ్చారు. చదువు ఆటలు రెండు కూడా ఎడ్ల బండి నడవడానికి రెండు ఎద్దులు ఏ విధంగా దోహదపడతాయో ఆటలు చదువులు కూడా విద్యార్థికి ఉపయోగపడతాయని సందేశం ఇచ్చారు. స్కూలు వాతావరణం మంచిగా ఉండాలి. ఒక పద్ధతిని విద్యార్థులు అలవాటు చేసుకోవాలి. పోరాడే పటిమ తపన విద్యార్థుల్లో పెంపొందించుకోవాలి. సంస్కారం, సభ్యత, తల్లిదండ్రుల పట్ల గౌరవం, అభివృద్ధి చేసుకోవాలి. విద్యార్థులను ఉద్దేశించి క్రీడల సందర్భంగా ఎంపీడీవో జె క్రాంతి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.ఓ జి.హరి ప్రసాద్ గారు మరియు ఎం.ఈ.ఓ కాలేరు యాదగిరి గారు , పాఠశాల హెచ్.ఎం సి.హెచ్ వెంకటరమణర్సయ్య, పోలేపాక వెంకటరెడ్డి, పీడీలు కొమ్ము రాజేందర్, కొప్పుల శంకర్, డి. విజయ్ చందర్, పద్మ, ప్రణయ్ ప్రభు, పి ఈ టి లు రవి, మధు, లలిత, తారక స్రవంతి మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చలో బస్సు భవన్ జయప్రదం చేయండి

● తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్10:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా రవాణాలో ఉన్న బస్సుల సంఖ్యలు పెంచాలని డిమాండ్ తో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 11 ఛలో బస్సు భవన్ జయప్రదం చేయాలని ఆ పార్టీ మహబూబాబాద్ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న కోరారు.నేడు తొర్రూర్ లోని మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ....మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రకరకాల పేరుతో 3000 బస్సుల తగ్గించారని అన్నారు.సహజంగానే పెరిగిన రద్దీ ఉన్న రూట్స్ లో ఉన్న బస్సులు సరిపోవటం లేదంటే వాటిలో కొన్నింటిని తగ్గించి పెద్ద ఎత్తున పెద్ద ఎత్తున ప్రచారం చేసుకోవడం సరికాదన్నారు.అదనంగా యుద్ధ ప్రాతిపదికన నూతన బస్సులను ప్రవేశపెట్టి ప్రయాణికుల ఇబ్బందులను తగ్గించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలకు చదువుల కోసం వస్తున్న విద్యార్థులకు, వివిధ పనుల కోసం వస్తున్న పేద సామాన్య మధ్యతరగతి ప్రజానీకానికి బస్సులు లేక అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి మహిళల ఉచిత బస్సు ప్రయాణంలో ప్రయాణికుల కు ఎదురవుతున్న సమస్యలను తొలగించడానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన అన్నారు.బస్సుల సంఖ్య పెంచాలని ఇప్పటికే రాష్ట్ర వ్యాపితంగా అనేక డిపోల ముందు ధర్నాలు నిర్వహించిన ప్రభుత్వం లో చలనం లేని కారణంగా డిసెంబర్ 11న బస్సు భవన్ ముందు ధర్నా నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన తెలియజేశారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు,ఊడుగుల రాములు సెగ్గం యాకయ్య,మండల నాయకులు బూర్గుల మోష బంగారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

● వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్10:** చాలా కాలంగా కోర్టులో పెండిరగ్‌లో వున్న కేసు పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ నెల నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్ ప్రచార పోస్టర్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ అవిష్కరించారు. ఈ నెల డిసెంబర్ 14వ తేదిన జాతీయ న్యాయ సేవాధికార సంస్థ అధ్వర్యంలో అన్ని కోర్టు ప్రాంగణాల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించ బడుతాయని, ఈ లోక్ అదాలత్ ద్వారా చట్టరీత్యా రాజీకి అర్హమైన క్రిమినల్ కేసులతో పాటు రాజీపడదగిన సివిల్ కేసులు, భూ వివాదాలు, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్‌ఫండ్ కేసులు, చెక్‌బౌన్స్‌కేసులు, వైవాహిక కేసులు, తగాదాలు, అన్ని రకాల ట్రాఫిక్ కేసులకు సంబంధించి జాతీయ లోక్ అదాలత్‌నందు ఇరువర్గాల కక్షీదారులు అంగీకారయోగ్యమైన సత్వర పరిష్కారం ఈ లోక్ అదాలత్ ద్వారా పొందవచ్చని. ఇరువర్గాల కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగించుకోని, సమస్యలను పరిష్కరించు కోవాలని, మరిన్ని వివరాలను కొసం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను సంప్రదించాల్సిందిగా పోలీస్ కమిషనర్ తెలిపారు. ఏ.ఎస్.పి మనాన్ భట్, అదనపు డిసిపి రవి, సిసిఆర్‌బి ఇన్స్‌స్పెక్టర్లు శ్రీధర్ రావు, శ్రీనివాస్, కరుణాకర్ పాల్గోన్నారు.



# గ్రామస్థాయి పంచాయితీ ఎన్నికలకు సిద్ధం కండి

● కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్



**తొలి అక్షరం/మరిపెడ, డిసెంబర్ 10:** మహబూబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం లోని మరిపెడ మండల కేంద్రంలో జరిగిన తెలంగాణ తల్లి ఆత్మగౌరవ సభలో డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాట్లాడుతూ గుండెపుడి గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలు చాలా కీలకం అని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి కూడా పూర్తిగా నెరవేర్చలేదు అన్నారు ఇప్పుడు ప్రజలంతా టిఆర్ఎస్ పార్టీ వైపే చూస్తున్నారు అన్నారు ఉచిత బస్సు పథకం తప్ప వారిచ్చిన 6 గ్యారంటీలలో ఏ ఒక్కటి కూడా పూర్తిగా అమలు కాలేదు అన్నారు రైతుబంధు ఇంతవరకు ఇవ్వలేదు రైతు రుణమాఫీ పూర్తిగా అమలు చేయలేదు ఉచిత కరెంట్ కూడా పూర్తిగా ఎవరికి అందలేదు కళ్యాణ లక్ష్మి తులం బంగారం అన్నారు అది కూడా ఎవరికి ఇంతవరకు అందలేదు మహిళలకు 2500 ఇస్తామన్నారు అది కూడా ఇంతవరకు ఎవరికీ ఇవ్వలేదు పింఛన్లు 4000 అన్నారు అది కూడా ఇంతవరకు ఇవ్వలేదు ఇలా ప్రజలను వంచించిన కాంగ్రెస్ పార్టీకి రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు యామిని రామ్మూర్తి మాజీ ఎంపిటీసీ పులుసు రంజిత చిరంజీవి మాజీ సర్పంచ్ నరసింహ గాయం జగదీశ్వర్ రెడ్డి మోహన్ రెడ్డి మల్లారెడ్డి సోమ గాని శ్రీను రాంపొంగు యశ్వంత్ వెంకన్న రవి ఓర సాయిల్ పులుసు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి

● మండల కేంద్రంలో సీఎం కప్పు క్రీడలు ప్రారంభం

● సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి





**తొలిఅక్షరం/బయ్యారం,డిసెంబర్10:** బయ్యారం మండల కేంద్రంలో స్థానిక జడ్పీఎస్ఎస్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఎంఈఓ దేవేంద్ర చారీ ఆధ్వర్యంలో సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి చేతుల మీదుగా సీఎం కప్ క్రీడలను అట్టాహాసంగా ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని సంవత్సర కాలంగా అన్నీ వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న తరుణంలో రాష్ట్రవ్యాప్తంగా జరుపుకుంటున్న ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా సీఎం కప్పు క్రీడలు నిర్వహించడం ఎంతో గౌరవకారుణామని, కాంగ్రెస్ ప్రభుత్వంలో క్రీడారంగం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని మూడు రోజులు పాటు జరిగే ఈ క్రీడల్లో విద్యార్థులు రాణించి జిల్లా స్థాయికి ఎంపికై మనకు మంచి పేరు తేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, సబ్ ఇన్స్పెక్టర్ తిరుపతి,స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎమ్మార్వో విజయ, సింగిల్ విండో డైరెక్టర్లు ప్రభాకర్ రెడ్డి,చెరుకుపల్లి నాగమణి నర్సయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి,యువజన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మంద నాగరాజు, ఐ.ఎన్.టి.యుసి మండల ఉపాధ్యక్షుడు బరిగల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రిని కలిసిన ఎంపీ డా. కడియం కావ్య

● మామునూరు ఎయిర్పోర్ట్ పనులు త్వరితగతిన ప్రారంభించాలని కేంద్ర మంత్రిని కలిసి వినతిపత్రం అందజేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), డిసెంబర్10:** కేంద్ర పౌర విమానయన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుని న్యూఢిల్లీలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా మామునూరు ఎయిర్పోర్ట్ పనుల ప్రారంభం గురించి కేంద్ర మంత్రితో చర్చించారు. వరంగల్ మామూనూరు విమానాశ్రయం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని విమాన రాకపోకలు ప్రారంభించాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర మంత్రిని కోరారు. భవిష్యత్ అవసరాల కొరకు రెండేళ్లలో ఎయిర్ పోర్ట్ పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవలని కోరారు. రాష్ట్రంలో హైదరాబాద్ తరువాత అంతటి ప్రాధాన్యం ఉన్న వరంగల్ ను రెండో రాజధానిగా డెవలప్ చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 4వేల కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు తెలిపారు. ఇప్పటికే కుడా మాస్టర్ ప్లాన్ కు ఆమోదం, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కుకు భూములు ఇచ్చిన 863 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతో పాటు ఎయిర్ పోర్టు పునరుద్ధరణ కోసం 205 కోట్లతో భూసేకరణకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన పౌర విమానయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు రెండు సంవత్సరాలలో విమానాల రాకపోకలు ప్రారంభం అయ్యే విదంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అందుకు ఎంపీ కేంద్రమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# చిన్నారుని పుట్టినరోజు వేడుకల్లో పిఎసిఎస్ చైర్మన్



**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 10:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణానికి చెందిన కొమ్ము సరిత –రాజు దంపతుల కుమారుడు సుశాంత్ పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొని బర్డే శు భాకాంక్షలు తెలియజేసిన పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, నెక్కొండ మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్, మంద సురేష్, జన్ను అరుణ్‌లు పాల్గొన్నారు.

# సినీ నటుడు మోహన్ బాబు జర్నలిస్టులపై చేసిన దాడికి ఖండన

● మోహన్ బాబును అరెస్ట్ చేయాలి

● డోర్నకల్ ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్షుడు కిరణ్

**తొలి అక్షరం/నరసింహులపేట డిసెంబర్ 10:** సినీ నటుడు మోహన్ బాబు వార్తల కవరేజ్ కు వెళ్లిన జర్నలిస్టులపై దాడి చేయడాన్ని డోర్నకల్ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు కిరణ్ తీవ్రంగా ఖండించారు.మోహన్ బాబు తమ కుటుంబ వ్యవహారాన్ని వీధిన పడి, తనయులతో ఘర్షణ పడుతున్న దృశ్యాల వ్యవహారాన్ని కవరేజ్ కు వెళ్లిన విలేకరులపై ఆయన అనాగరికంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండించారు. గతంలో కూడా మోహన్ బాబు వీధి నిర్వహణలో ఉన్న విలేకరులపై భౌతిక దాడికి తెగబడ్డాడని పేర్కొన్నారు.మోహన్ బాబు తక్షణమే జర్నలిస్టులకు క్షమాపణ చెప్పాలని,అలాగే ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# వాడ వాడ కమ్యూనిస్టు ఛాయలు కనిపించే లాగా వాల్ రైటింగ్




**తొలి అక్షరం/మిర్యాలగూడ, డిసెంబర్ 10:** సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రతి ఊరు ప్రతి వాడ లో (సిపిఐ) కమ్యూనిస్టు ఛాయలు కనపడే విధంగా వాల్ రైటింగ్ రాయించారు ,ఈ సందర్భంగా వేములపల్లి మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి పలుచోట్ల వాల్ రైటింగ్ రాయించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల గొంతుగా వినిపించే కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 30న నల్గొండ జిల్లా కేంద్రంగా జరగనున్న భారీ బహిరంగ సభకు కమ్యూనిస్టు వాదులు కార్మిక కర్షక లు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు, ఆయన వెంట దామరచర్ల మండల కార్యదర్శి లింగ నాయక్, సిపిఐ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి పుట్టల రాములు, నాయకులు సైదులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సపవత్ రాందాస్ ఆధ్వర్యంలో పండ్లు బ్రెడ్ ప్యాకెట్స్ పంపిణీ

**తొలి అక్షరం/బయ్యారం,డిసెంబర్10:** బయ్యారం మండలం సింగారం గ్రామపంచాయతీలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు సపవత్ రాందాస్ ఆధ్వర్యంలో వృద్యాపంలో ఉన్న పురుషులకు, స్త్రీలకు, గర్భిణిలకు పండ్లు,బ్రెడ్ పాకెట్స్ లు అందించడం జరిగింది.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ....గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సిరిసంపదలతో ముందుకు సాగాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గంగావత్.గోపాల్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు గంగావత్. రవి నాయక్, కొత్తపల్లి. శ్రీరాములు, చుంచు. రాంబాబు, జీనుగు. వెంకన్న, చుంచు. బాలరాజు,చాట్ల. వెంకన్న, కాశీ, రాంకీ, మహేష్, జాశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన, ముగింపు పాలనలా ఉంది..

- గత ప్రభుత్వ పాలనను గుర్తు చేస్తుంది
- ఆశ వర్కర్లపై ప్రభుత్వ దమనకాండని ఖండించండి
- విలేకరుల సమావేశంలో సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు




**తొలి అక్షరం/ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 10:**కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి అయిన సందర్భంగా విజయోత్సవ సభలు పేరిట ప్రజాపాలన కార్యక్రమాలు చాలా అట్టహాసంగా, ఆడంబరంగా నిర్వహిస్తున్నారని, ఏడాదిగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా రంజక పాలన సాగిస్తున్నామని చెబుతున్నారని, ప్రజా పాలన ముగింపు పాలనగా ఉందని, గత ప్రభుత్వ పాలన గుర్తు వచ్చేలా పాలన సాగుతుందని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు ఆరోపించారు. హైదరాబాదులో ఆశ వర్కర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ వారు చలో హైదరాబాదుకు పిలుపునిచ్చారని, ఈ సందర్భంగా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం సాయంత్రం నుండి ఆశా కార్యకర్తల ఇండ్లకు పోలీసుల్ని పంపి ముందస్తు అరెస్టులకై వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వారిని స్టేషన్‌కి రావాలని ఒత్తిడి చేస్తున్నారని, సోమవారం రాత్రి ఖమ్మంలోని అన్ని ప్రాంతాల్లో పోలీసులు వారి ఇళ్లకు వెళ్లి భయభ్రాంతులకు గురిచేసి సుమారు 150 మందిని అరెస్ట్ చేశారని అన్నారు. ఆశ వర్కర్లు తమ సమస్యలు చెప్పుకోవడానికి హైదరాబాద్ వెళ్ళి ధర్నా నిర్వహించి, ధర్నా అనంతరం వారి ప్రతినిధి వర్గం వెళ్లి అసెంబ్లీలో అధికారులను కలిసి సమస్య పరిష్కారం చేయాలని వినతిపత్రం ఇస్తారని, ఇదేం కొత్త కాదని అసెంబ్లీ జరుగుతున్నప్పుడు ట్రేడ్ యూనియన్లు ఇతర కార్మిక సంఘాలు గాని అనేక సంస్థలు గాని తమ డిమాండ్లను చెప్పుకోవడానికి వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం ద్వారా బడ్జెట్ సమావేశాల్లో పరిష్కారం దొరుకుతుందని వెళ్తుంటారని, ఇది కొత్తదేం కాదని, గత ప్రభుత్వం ఇలాగే చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం లాగే వ్యవహరిస్తుందని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ ధర్నాలకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి డిమాండ్లు పరిష్కరించాలని చేస్తుంటారని అన్నారు. ఇటీవల కాలంలో ఏ చిన్న ధర్నా చేసినా పోలీసులు ఆయా ప్రాంతాల్లోని వారిని ఆరెస్టులు చేస్తున్నారని అన్నారు. గత నెలలో కల్లూరు మండలంలో పంటలు ఎండిపోతున్నాయని చెప్పి నీటిని విడుదల చేయాలని రైతులు డిఇ కార్యాలయం వద్ద ధర్నాకి పిలుపునిస్తే ఖమ్మం నగరంలోని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, వైరాలో ఉన్న బొంతు రాంబాబులను హౌస్ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో కూర్చోబెట్టారని, చిన్నపాటి ధర్నా చేయడం కోసం, రైతులు పొలాలు ఎండి పోతున్నాయని ఒక అధికారి దగ్గరికి పోవడానికి కూడా స్వేచ్ఛ లేదని అన్నారు.ప్రజా పాలన ముగించి టిఆర్ఎస్ పాలన సాగిస్తున్నట్లు కాంగ్రెస్ వైఖరి కనిపిస్తుందని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక మాట చెప్పారని తెలంగాణ ప్రజలు ఆకలి దప్పులకి ఓర్చుకుంటారు గాని స్వేచ్ఛ మీద దాడి చేస్తే సహించరని చెప్పిన మాట అందరికీ గుర్తుండే ఉంటుందని అన్నారు. రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ మంత్రులకు గుర్తుంటే ఇలాంటి పనులు చేయరని, అది ఒకసారి గుర్తు చేసుకోవాలని అన్నారు. తెలంగాణ ప్రజలు నిజంగానే ఆకలిదప్పులన్కెనా భరిస్తారు గానీ, ప్రజాస్వామ్యం లేకుండా చేస్తే మాత్రం భరించరని, అందుకే ప్రజాస్వామ్యం కావాలని కోరుకున్న ప్రజలు కేసీఆర్ ని ఇంటికి పంపించి కాంగ్రెస్‌ను గెలిపించారని అన్నారు. అది మర్చిపోయి కేసీఆర్ విధానాలే అవలంభిస్తే కాంగ్రెస్‌కు కూడా అదే గతి పడుతుందని, అవి మానుకోవాలని హితవు పలికారు. రాష్ట్రంలో కార్మిక సంఘాలు తమ సమస్య చెప్పుకోవడానికి ఆందోళన చేస్తుంటారని, దాన్ని స్వాగతించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న వైఖరిని మార్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆశాలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని లేబర్ కమిషనర్ రిపోర్ట్ చేసిందని కానీ ఆచరణలో చేయడం లేదని అన్నారు. ఆశాలు కనీసం 18,000 ఇవ్వాలని కోరుతున్నారని, వారికి అది ఫిక్స్ చేయడం లేదని, వారు ఇప్పటికే పల్స్ పోలియో, లెప్రసీ తదితర కార్యక్రమాలు చేసి ఉన్నారని, వాటికి కూడా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వాటిని కూడా ఇంతవరకు ఇవ్వలేదని అవి కూడా బకాయిలు ఉన్నాయని వారు పనిచేసిన కూలి డబ్బులు ఇవ్వాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ అంశం బడ్జెట్‌లో పెట్టి వారికి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం ఆశ కార్యకర్తల ధర్నాకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంఘీభావంగా ధర్నాలో పాల్గొన్నారని, టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆశా వర్కర్లు 108 రోజులు పాటు సమ్మె చేశారని, ఆ సమ్మెలో పట్టించుకోకుండా కేసీఆర్ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించిందని ఆరోపించారు. పట్టించుకోకుండా పైగా ఆశ వర్కర్లను ఐక్యంగా లేకుండా విడదీసేందుకు పలు ప్రయత్నాలు చేశారని, వారిని విచ్ఛిన్నం చేసేందుకు కూడా పలు విధాలుగా ప్రయత్నం చేశారని ఆరోపించారు. అదే బిఆర్ఎస్ ఆశ వర్కర్లకు న్యాయం చేయాలని, ఈ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తుందని బిఆర్ఎస్ నాయకులు మాట్లాడటం చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆశ వర్కర్ల గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్‌కు లేదన్నారు. ఆశాలు గురించి చర్చించడం గాని పోరాటం చేసే నైతిక హక్కు గాని బిఆర్ఎస్‌కు లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరించిన విధంగా ఏ ప్రభుత్వం వ్యవహరించలేదు అన్నారు. ఇప్పుడొచ్చి మద్దతు ప్రకటించడం కార్మికుల్ని మోసం చేయడం తప్ప మరోటి కాదన్నారు. బిఆర్ఎస్ గతంలో ఆశ వర్కర్ల పట్ల అనుసరించిన తీరు, తప్పును గుర్తు చేసుకుంటే బావుంటుందని అన్నారు. బిఆర్ఎస్ రాజకీయ ప్రయోజనాలు పొందటానికి ఈ విధంగా చేస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ పద్ధతి మార్చుకుంటే మంచిదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ స్టేషన్‌లో ఉన్న ఆశ కార్యకర్తలను, నాయకులను భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మానవ హక్కులను ఉల్లంఘిస్తుందని, మాజీ సర్పంచులకు 11 నెలల కాలంగా పెండింగ్ బిల్లులు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. బిల్లులు అడగడం కోసం మాజీ సర్పంచులు ధర్నాకు పిలుపునిస్తే వారిని కూడా అరెస్ట్ చేస్తున్నారని అన్నారు. మానవ హక్కుల హననం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వేతనం కోసం గత 15 రోజుల సమ్మె కాలంలో ఆశ వర్కర్లకు 50 లక్షలు ఇన్సూరెన్స్ చేస్తామని హామీ ఇచ్చిందని, దీని అమలుపై చలో హైదరాబాద్ పిలుపులో భాగంగా ఆశా కార్యకర్తలను ముందస్తుగా మగ పోలీసులు వారి ఇంటికి వెళ్లి ఆడవారిని అరెస్టులు చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో పోలీసు పాలన తప్ప కాంగ్రెస్ మంత్రుల పాలన సాగడం లేదని ఆరోపించారు. గత ప్రభుత్వం ఇలాగనే వ్యవహరిస్తే వారు ఇంటి పాలయ్యారని అది గమనంలో ఉంచుకోవాలని, ఇప్పటికైనా ప్రజాస్వామ్యంగా కార్మిక హక్కులను కాపాడాలని కోరారు.ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర విభజనను పార్లమెంట్‌లో తలుపులు మూసేసి చేశారు

- ఏపీకి జరిగిన అన్యాయంపై తాను పదేళ్లుగా పోరాడుతూనే ఉన్నా
- ఎన్డీఏలో కీలకంగా ఉన్నందున పవన్ ఆ బాధ్యత తీసుకోవాలి
- రాష్ట్రం నుంచి కూడా అఫిడవిట్ దాఖలు చేయాలి
- పవన్ కళ్యాణ్‌కు రాజమండ్రి మాజీ ఎంపీ ఉండవల్లి లేఖ



**తొలి అక్షరం/అమరావతి, డిసెంబరు 10:**ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు రాజమండ్రి మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ బహిరంగ లేఖ రాశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనను పార్లమెంట్‌లో తలుపులు మూసేసి చేశారన్న ఉండవల్లి అరుణ్ కుమార్.. ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయంపై తాను పదేళ్లుగా పోరాడుతూనే ఉన్నానని చెప్పారు. ఈ విషయమై సుప్రీంకోర్టులో తాను పిటిషన్ వేస్తే.. కేంద్రం ఇన్నేళ్లయినా కౌంటర్ దాఖలు చేయలేదని చెప్పారు. అలాగే ఎన్డీఏ ప్రభుత్వంలో కీలకంగా ఉన్నందున పవన్ కళ్యాణ్ ఆ బాధ్యత తీసుకోవాలని.. రాష్ట్రం నుంచి కూడా అఫిడవిట్ దాఖలు చేయాలని ఉండవల్లి సూచించారు.ఈ విషయంలో తాను సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ పదేళ్లుగా నడుస్తూనే ఉందన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకూ కనీసం కౌంటర్ దాఖలు చేయలేదన్నారు. అలాగే కేంద్రం నుంచి రాష్ట్రానికి రూ. 74542 కోట్లు బకాయిలు రావాలని ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ తేల్చిన విషయాన్ని ప్రస్తావించారు. ఆ తర్వాత 2018లో అప్పటి సీఎం నారా చంద్రబాబు నాయుడు కలిసి ఈ విషయమై చర్చించానని.. దీనిపై లోక్ సభలో చర్చించేందుకు నోటీసు ఇవ్వాలని, సుప్రీంకోర్టులో రాష్ట్రం తరుపున అఫిడవిట్ దాఖలు చేయాలని చంద్రబాబు నిర్ణయించారని చెప్పారు. కానీ అవి ఇప్పటికీ అమలు కాలేదని ఉండవల్లి విమర్శించారు. 2019లో విజయవాడలో ఏర్పాటు చేసిన సమావేశంలో మనకు జరిగిన అన్యాయంపై పార్లమెంటులో చర్చించాలని, సుప్రీంకోర్టులో ప్రస్తావించాలని తీర్మానించామని.. కానీ నాటి ఎన్నికల్లో వైసీపీ గెలిచిందని ఉండవల్లి అరుణ్ కుమార్ లేఖలో పేర్కొన్నారు. ఏపీకి జరిగిన అన్యాయంపై సుప్రీంకోర్టులో రాష్ట్రం తరుపున అఫిడవిట్ దాఖలు చేయాలని.. ఆ తర్వాత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా తాను లేఖ రాశానని కానీ తనకు ఎలాంటి సమాధానం రాలేదని ఉండవల్లి పేర్కొన్నారు. అయితే 2022లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరుపున కోర్టుకు హాజరైన సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింఘ్వీ .. తాను వేసిన పిటిషన్‌పై విచారణను మూసివేయాలని కోరినట్లు ఉండవల్లి గుర్తుచేశారు. 2014 ఫిబ్రవరిలో పార్లమెంటులో జరిగిన ఘటనలపై, ఏపీకి జరిగిన అన్యాయంపై టీడీపీ, వైసీపీ సభ్యులు చర్చకు నోటీసులు ఇవ్వడం లేదన్న ఉండవల్లి.. ఎక్కడైతే మన నోరు నొక్కి సభా నిబంధనలను తుంగలో తొక్కి భారత రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టించారో... అక్కడే మనకు జరిగిన అన్యాయాన్ని ఎలుగెత్తి చాటాలని కోరారు. ప్రస్తుతం టీడీపీ, జనసేన పార్టీలు ఎన్డీయే కూటమిలో ఉండటంతో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడానికి ఇదే సరైన సమయమని ఉండవల్లి అరుణ్ కుమార్ అభిప్రాయ పడ్డారు.ఈ విషయంలో శ్రద్ధ తీసుకుని, పార్లమెంటు ఉభయ సభల్లోనూ విభజన జరిగిన తీరు, ఏపీకి జరిగిన అన్యాయంపై చర్చకు నోటీసు లిప్పించాలనీ, సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర విభజన అంశాన్ని ఒక కొలిక్కి తీసుకురావాలని ఉండవల్లి అరుణ్ కుమార్ పవన్ కళ్యాణ్‌ను కోరారు.

# బాబు క్యాబినెట్‌లోకి నాగబాబు!?

- మంత్రి పదవిని నాగబాబుకు కేటాయించాలని నిర్ణయం!
- త్వరలోనే అధికారికంగా రానున్న ప్రకటన



**తొలి అక్షరం/అమరావతి, డిసెంబరు 10:** జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నటుడు నాగబాబును రాజ్యసభకు పంపుతారనే ప్రచారం ఇటీవల జోరుగా సాగింది. రాష్ట్రంలో ఖాళీ అయిన మూడు స్థానాల్లో ఒకటి నాగబాబుకు ఇస్తారని ఊహాగానాలు వెలువడ్డాయి. కానీ, మూడు సీట్లకు వేరే అభ్యర్థులను ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆయనకు మంత్రి పదవి దక్కనున్నట్లు తెలిసింది. నాగబాబును మంత్రివర్గంలోకి చంద్రబాబు తీసుకోనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఏపీలో ఎమ్మెల్యేల సంఖ్య ప్రకారం 25 మందిని క్యాబినెట్‌లోకి తీసుకొవచ్చు. ప్రస్తుతం 24 మంది మంత్రులు ఉన్నారు. ఇందులో జనసేన నుంచి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో పాటు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, బీజేపీ నుంచి ఒకరికి మంత్రిగా అవకాశం దక్కింది. ఇప్పుడు ఏపీ క్యాబినెట్‌లోకి నాగబాబును కూడా తీసుకోనున్నట్లు సమాచారం. మిగిలిన ఆ ఒక్క మంత్రి పదవిని నాగబాబుకు కేటాయించాలని నిర్ణయించినట్లు తెలిసింది. దీనిపై త్వరలోనే అధికార ప్రకటన రానున్నట్లు సమాచారం.

# ఘనంగా ప్రముఖ న్యాయవాదుల జన్మదిన వేడుకలు




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), డిసెంబర్10:**బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, న్యాయవాది తాళ్లపెల్లి జనార్ధన్ గౌడ్, హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మాతంగి రమేష్ బాబు ల జన్మదినం ఒకే రోజు కావడం తో మంగళవారం హనుమకొండ బార్ అసోసియేషన్ హల్ లో న్యాయవాదులు కేక్ కట్ చేసి, స్వీట్లను పంచి శుభాకాంక్షలు తెలుపుతూ వారి జన్మదిన వేడుకను పండుగ లా జరుపుకున్నారు. బిఆర్ఎస్ లీగల్ సెల్ ప్రెసిడెంట్ గుర్రాల వినోద్ కుమార్ సెక్రటరీ గోగీకర్ శివరాజ్, సీనియర్ న్యాయవాదులు సహెూదర్ రెడ్డి, వద్దిరాజు గణేష్, శ్రీధర్ రావు ముల్గురి రంజిత్, శ్యామసుందర్ రావు, శ్రీపతి రావు, దయాన్ శ్రీనివాస్, కిరణ్ తో పాటు సీనియర్, జూనియర్ న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో పులి సంచారం





**తొలి అక్షరం/ములుగు, డిసెంబర్ 10:** వెంకటాపురం (నూగురు)మండలం ఆలుబాకా బోధపురం పుచ్చ తోటకు వెళ్లే గోదావరి పాయలో పెద్దపులి అడుగుజాడలు ఉండడంతో భయాందోళనకు గురవుతున్న గ్రామస్తులు,పుచ్చ తోట దగ్గర కాపలాగా పడుకున్నా కురుసం నరసింహమూర్తి అనే రైతు రాత్రి సమయంలో పెద్దపులిని చూసి రైతు పులికి కనిపించకుండా దాక్కున్నాడని భయభ్రాంతులకు గుర్రై ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రాత్రంతా మెలుకువతో ఉన్నానని చెప్పాడు రైతు ఫోను ద్వారా గ్రామ పెద్దలకు ఫోన్ చేసి చెప్పానని రైతు తెలిపాడు,రైతు గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో సంబంధిత అటవీశాఖ అధికారులకు సమాచారం తెలపడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న అటవీ అధికారులు పులి సంచారం వాస్తవమేనని అడుగులను పూర్తిస్థాయిలో పరిశీలిస్తు న్నామని తెలిపారు అడవి శాఖ అధికారులు పులి అడుగుల బట్టి మంగపేట గోదావరి వైపు వెళ్లిందని ఫారెస్ట్ అధికారులు తెలిపారు

# ఎస్ఐని కలిసిన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు

**తొలి అక్షరం/బయ్యారం,డిసెంబర్ 10:** బయ్యారం మండలానికి చెందిన మంద నాగరాజు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గా గెలుపొందిన సందర్బంగా బయ్యారం ఎస్ఐ తిరుపతి ని మర్యాద పూర్వకంగా కలిశారు. అతనితో పాటు, మండలానికి చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ గా ఎన్నికైన తమ్మిశెట్టి వెంకటపతి,సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి కూడా ఉన్నారు.అధ్యక్ష, కార్యదర్శిగా గెలుపొందిన వారిద్దరినీ ఎస్ఐ అభినందించారు మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

